# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 18 జనవరి 2025 | తెలంగాణ ప్రాంతీయం | 8


ప్రజా చైతన్యానికి

## నినాదం నాంది కావాలి

### పట్టణ సిఐ టి.రాము



**కోదాడ,జనవరి 17 (నినాదం న్యూస్)** : నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజల్లో ఆదరణపొందిన పత్రికగా నినాదం ముందు వరుసలో ఉండాలని, ఇదే ఒరవడితో ప్రజల్లో చైతన్యం తేవాలని కోదాడ పట్టణ సిఐ టి.రాము ఆకాంక్షించారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని తన కార్యాలయంలో పోలీస్ అధికారుల సమక్షంలో ఆయన నినాదం దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో నినాదం దినపత్రిక నికార్సైన వార్తలు అందిస్తూ ప్రజలను ఆలోచింప చేసే విధంగా ముందుకు సాగుతున్నదన్నారు. ఉన్నత విలువలతో కూడిన జర్నలిజాన్ని ప్రజలకు అందించాలని, సమాజంలో జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను వెలికి తీసే విధంగా జర్నలిస్టులు ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. నినాదం దినపత్రిక క్యాలెండర్ అద్భుతంగా ఉందని ఆయన కితాబు ఇచ్చారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా పత్రికలు పనిచేయాలని పత్రికలో వార్త వస్తే అది నిజం అనే విధంగా ఉండాలని ఆ విధంగా వార్తలు ప్రచురిస్తే ప్రజల్లో మరింత విశ్వాసం పెరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కందుల లింగయ్య, ఏఎస్ఐ కేపీ చారి,నినాదం పత్రిక కోదాడ ఇంచార్జ్, కోదాడ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొలిచలం నరేష్, సీనియర్ జర్నలిస్ట్ ఎలుగులింగయ్య , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా

## ఆసుపత్రులు నిర్వహిస్తే చర్యలు

- నిర్ధారణ పరీక్షలు చేయవద్దు
- డిఎంహెచ్ఓ డా. కోటాచలం




**కోదాడ, జనవరి 17 (నినాదం న్యూస్):** అనుమతులు లేకుండా ఆసుపత్రులు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు అని డిఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలం అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని తేజ పిల్లల హాస్పిటల్, స్వప్న స్కాన్ సెంటర్, ధరణి ప్రైవేట్ ఆస్పత్రులను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోట చలం ఆకస్మిక తనిఖీ తనిఖీ చేసి ఆయన మాట్లాడారు. ప్రతి ఆసుపత్రిలో అర్హత పొందినటువంటి డాక్టర్స్ మాత్రమే విధులు నిర్వహించాలని, శిక్షణ పొందినటువంటి సిబ్బంది మాత్రమే సేవలు నిర్వహించాలని తగినటువంటి సర్టిఫికెట్స్ పొంది ఉన్నవారై ఉండాలని ప్రతి ఒక్క హాస్పిటల్లో బయో మెడికల్ వేస్టేజ్, పొల్యూషన్ బోర్డ్ సర్టిఫికెట్, ఫైర్ ఎక్విప్మెంట్ ట్రీట్మెంట్ ధరల పట్టిక ఖచ్చితముగా ఉండి తీరాలని బెడ్స నిర్వహణ పరిమితి సక్రమంగా నిర్వహించాలని ల్యాబ్ ఫార్మసీ తనిఖీ నిర్వహించి సూచనలు ఇచ్చారు. ఆసుపత్రి అనుమతి పత్రాలను సకాలంలో రెన్యువల్ చేపించుకోవాలని లేనిచో శాఖపరమైన జరిమాణా 50,000/రు పై గా విధించబడును అని హెచ్చరించారు. ఆసుపత్రులలో చికిత్స డాక్టర్స్ ను ఆయా రోగుల గురించి అందిస్తున్న ట్రీట్మెంట్ గురించి అడిగి తెలుసుకున్నారు. చికిత్స పొందుతున్న రోగులను పొందుతున్న వైద్య సదుపాయాల గూర్చి అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ ఆసుపత్రులలో మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్, సిబ్బంది ఏ ఒక్కరూ మారిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖా అనుమతి పొందాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో కే మనోహర రాణి పాల్గొన్నారు.




## చిక్కిన సిలిండర్ల దొంగ

- రిమాండ్‌కు తరలించిన పోలీసులు
- 39 గ్యాస్ సిలిండర్లు స్వాధీనం
- కొన్న 23 మందికి సైతం నోటీసులు
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన టౌన్ సిఐ



**కోదాడ, జనవరి 17(నినాదం న్యూస్):** ఎట్టకేలకు గ్యాస్ సిలిండర్ల దొంగ చిక్కాడు గత కొన్ని రోజులగా కోదాడ పట్టణంలో వరుస సిలిండర్ల దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో పోలీసులు కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. కోదాడ టౌన్ సిఐ రాము శుక్రవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. కోదాడ టౌన్ ఎస్ఐ రంజిత్ రెడ్డి తన సిబ్బందితో పట్టణంలోని మేళ్లచెరువు రోడ్డు వద్ద వాహనాల తనిఖీలు చేస్తుండగా విశ్వబ్రాహ్మణ కాలనీ నుండి ఒక ద్విచక్ర వాహనంపై సిలిండర్ పెట్టుకొని కోదాడ వైపు నుండి మేళ్లచెరువు వెళుతున్న క్రమంలో పోలీసులను చూసి తప్పించుకోవటానికి ప్రయత్నించగా పోలీసులు వెంబడించి పట్టుకొని విచారించగా తన పేరు మామిడి శ్రీకాంత్ సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రమని తెలిపినట్లుగా పేర్కొన్నారు. సూర్యాపేట టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో, కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు ద్విచక్ర వాహనాలు దొంగలించానని ఆ ద్విచక్ర వాహనాలపై అలాగే కోదాడలోని సాయి నగర్, ఉత్తం పద్మావతి నగర్, గోపిరెడ్డి నగర్, భవాని నగర్, అనంతగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం 39 గ్యాస్ సిలిండర్లు దొంగతనం చేసినట్లుగా తెలిపారు. వాటిలో కొన్ని 23 మంది నుండి రికవరీ -మిగతా 2లో

## కళకళ కోసం కాదు... ప్రజల కోసం




**కోదాడ /చిలుకూరు,జనవరి 17 (నినాదం న్యూస్):** ప్రజానాట్యం మండలి జిల్లా స్థాయి శిక్షణ శిబిరం చిలుకూరు మండలం కొండాపురం గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ శిబిరాన్ని ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేల్పుల వెంకన్న మాట్లాడుతూ...కళకళ కోసం కాదు ప్రజల కోసం ప్రజలు నిత్యం ప్రజలను చైతన్యమంతం చేయడం కోసం పాలక ప్రభుత్వాలు అలంబిస్తున్నటువంటి ప్రజావ్యతిరేక విధానాలపైన పెరుగుతున్న ధరలు వస్తువులు మూఢనమ్మకాలు మూఢవిశ్వాసాలకు వ్యతిరేకంగా జిల్లావ్యాప్తంగా అనేక గ్రామాలలో ప్రదర్శన నిర్వహిస్తున్నామన్నారు. గ్రామలలో శిక్షణ భవిష్యత్తులో ప్రజలను చైతన్యవంతం చేయడం కోసం ప్రజా ఉద్యమాలు బలోపేతం కోసం ఈ కళ శిక్షణ శిబిరం ఉపయోగపడుతుందని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేటలో ఢీకొన్న

## రెండు ప్రైవేటు బస్సులు..



**సూర్యాపేట,జనవరి 17 (నినాదం న్యూస్):** సూర్యాపేటలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శనివారం తెల్లవారుజామున హైదరాబాద్-విజవాడ జాతీయ రహదారిపై సూర్యాపేటలోని ఎస్వీ కాలేజీ సమీపంలో రెండు ప్రైవేటు బస్సులు ఢీకొన్నాయి. దీంతో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. ప్రమాదంలో ఐదుగురు గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సూర్యాపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

## నేడు గ్రూప్-2 ప్రాథమిక కీ విడుదల




**హైదరాబాద్, నినాదం న్యూస్ :** 22 వరకు అభ్యంతరాల స్వీకరణ గ్రూప్-2 ప్రాథమిక 'కీ' శనివారం విడుదల చేయనున్నట్టు టీజీపీఎస్సీ ప్రకటనలో తెలిపింది. ప్రాథమిక 'కీ'ని వెబ్‌సైట్‌లో పొందుపరచనుండగా, ఈ నెల 18 నుంచి 22 వరకు అభ్యర్థుల లాగిన్‌లో ప్రాథమిక 'కీ'పై అభ్యంతరాలు తెలుపవచ్చని టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ తెలిపారు. కాగా, 22వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు అభ్యంతరాలను స్వీకరిస్తామని చెప్పారు. అభ్యంతరాలను కేవలం ఆంగ్ల భాషలోనే తెలపాలని సూచించారు. అభ్యర్థులు చెప్పదలచుకున్న అభ్యంతరాలకు తప్పనిసరిగా.. ఆ అంశం ఏ పుస్తకంలోనిది..? ఆథర్ ఎవరు..? ఎడిషన్, పేజీ నంబర్, పబ్లిషర్స్ పేరు లేదా వెబ్‌సైట్ యూఆర్ఎల్‌ను మెన్షన్ చేయాలని చెప్పారు. ఇక అభ్యంతరాలను ఈ మెయిల్ ద్వారానే పంపాలన్నారు. 783 గ్రూప్-2 పోస్టుల భర్తీకి టీజీపీఎస్సీ డిసెంబర్‌లో రాష్ట్రవ్యాప్తంగా 1,368 పరీక్షాకేంద్రాల్లో పరీక్షలను నిర్వహించింది.

## చిక్కిన సిలిండర్ల దొంగ

**మొదటి పేజీ తరువాయి...**చేసినట్లుగా సీఐ తెలిపారు. సదరు నిందితుడు దగ్గర నుంచి గ్యాస్ సిలిండర్లు కొన్న వారికి కూడా నోటీసులు పంపించామని తెలిపారు. నిందితుడిపై కోదాడ టౌన్ లో 5 అనంతగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకటి ,సూర్యాపేట టౌన్ పరిధిలో ఒకటి, మొత్తం ఏడు కేసులు నమోదు అయినట్లుగా గతంలో కూడా ఇతనిపై 11 కేసులు ఉన్నట్లుగా తెలిపారు. ఎవరైనా గుర్తుతెలియని, అనుమానిత వ్యక్తులు వచ్చి మా దగ్గర వస్తువులు ఉన్నాయి తక్కువ ధరకు ఇస్తామంటే ఎవరూ కొనవద్దని వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పట్టణ సీఐ తెలిపారు. దొంగను అరెస్టు చేయడంలో చాకచక్యం ప్రదర్శించిన పట్టణ సీఐ రాము టౌన్ ఎస్ఐలు ఎ. రంజిత్ రెడ్డి, షేక్. సైదులు, క్రైమ్ టీం హెడ్ కానిస్టేబుల్ బాల్తు శ్రీనివాస్, సతీష్ నాయుడు, ఎల్లారెడ్డి లను డీఎస్పీ శ్రీధర్ రెడ్డి అభినందించి రివార్డులు ప్రకటించారు.

## కాళేశ్వరాన్ని కాటగలిపి.. ప్రాణహిత నీళ్లను ఎత్తుకుపోయే ఎత్తుగడ!

**-80 వేల కోట్ల జీబీ లింక్ మర్మమిదేనా?**

**-ఏడాదిలో 300 రోజులు ప్రాణహిత నీటి ప్రవాహం**

**హైదరాబాద్, జనవరి17 (నినాదం న్యూస్):** ఏపీ ప్రభుత్వం దాదాపు రూ.80 వేల కోట్ల భారీ అంచనా వ్యయంతో జీబీ లింక్ (గోదావరి-బనకచర్ల) ప్రాజెక్టును చేపట్టింది. కేవలం ఈ లింక్ ద్వారానే రోజుకు 2 టీఎంసీలను ప్రకాశం బరాజ్, బొల్లపల్లి రిజర్వాయర్ మీదుగా బనకచర్లలో వేసి పెన్నా బేసిన్‌కు మొత్తంగా 200 టీఎంసీలను తరలించాలనేది దాని లక్ష్యం. ఇంతభారీ ప్రాజెక్టు సక్సెస్ కావాలంటే ఏడాదిలో అత్యధిక రోజులు జలాలు అందుబాటులో ఉండాలి.మరోవైపు ప్రధాన గోదావరిలో వరద ప్రవాహ రోజులు ఏడాది మొత్తంలో 70 రోజులకు మించి లేవు. మరీ ఈ జీబీ లింక్ ఏ విధంగా విజయవంతమవుతుంది? ఎందుకు చేపడుతున్నారు? ఏ భరోసాతో అంతమొత్తం వెచ్చించేందుకు సిద్ధమవుతున్నారు? ఇందులోనే ఉంది అసలు మతలబు! ప్రాణహిత, ఇంద్రావతి జలాలను గంపగుత్తగా కొల్లగొట్టాలనే భారీ కుట్ర జీబీ లింక్ వెనుక దాగి ఉన్నదని నీటిపారుదల రంగ నిపుణులు ఘంటాపథంగా చెప్తున్నారు. తమ వాదనలకు బలం చేకూరే అనేక అంశాలను ఉదహరిస్తున్నారు.ప్రాణహిత-ఇంద్రావతి నీళ్లే ప్రాణాధారంగోదావరి నది పరీవాహక ప్రాంతాన్ని మొత్తంగా 12 సబ్ బేసిన్లుగా విభజించారు. అందులో 8 సబ్‌బేసిన్ల నుంచి గోదావరికి వచ్చే మొత్తం జలాలు 31.95 శాతం. ఇక జీ9 లోని ఒక్క ప్రాణహిత సబ్‌బేసిన్ నుంచే 26 శాతం జలాలు గోదావరిలోకి చేరుతాయి. అంటే ప్రాణహితలో ఏమేరకు జలాలు అందుబాటులో ఉంటాయో అర్థం చేసుకోవచ్చు. దాని తర్వాత జీ10 సబ్‌బేసిన్ అయిన లోయర్ గోదావరి అంటే ఎస్సారెస్పీ నుంచి పోలవరం వరకు మధ్య గోదావరిలో వచ్చిచేరే జలాలు 7.19శాతం, జీ11 సబ్‌బేసిన్‌లోని ఇంద్రావతి నుంచి 22.93శాతం జలాలు గోదావరికి వస్తాయి.సూటిగా చెప్పాలంటే గోదావరి నీటిలభ్యతలో ప్రాణహిత, ఇంద్రావతిల జలాలే 48.93శాతం. ఇక ఇంద్రావతి జలాలను అటు ఒడిశా, ఇటు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలు కూడా వాటా మేరకు వినియోగించుకుంటున్నాయి.

# క్యాలెండర్ ఏది? జాబులేవి?..

## రెండు లక్షల ఉద్యోగాలు బుట్టదాఖలు!

**హైదరాబాద్, జనవరి 17 (నినాదం న్యూస్):** ఏటా రెండు లక్షల ఉద్యోగాల భర్తీ.. జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు.. ఇవీ అశోక్‌నగర్‌లో నిరుద్యోగులకు కాంగ్రెస్ పెద్దలు ఇచ్చిన ప్రధాన హామీలు. ఏడాది గడిచినా అతీగతీ లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం దగాపై రగిలిపోతున్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లు మీ ఖాతాలో వేసుకొని ఎన్నాళ్లు ఏమార్చుతారు? అంటూ మండిపడుతున్నారు. ఉద్యోగాల భర్తీ విషయంలో ఇచ్చిన హామీలు, గ్యారెంటీలను నెరవేర్చాలని, లేదంటే కాంగ్రెస్ మోసాలకు జవాబు తప్పదని హెచ్చరిస్తున్నారు. అశోక్‌నగర్, దిల్‌సుక్‌నగర్‌లో జేఏసీలుగా ఏర్పడి సర్కార్‌పై మరో సమరానికి సిద్ధమవుతున్నారు. ఇప్పటికే సోషల్ మీడియా గ్రూపులలో ఎక్కడ చూసినా ఇదే చర్చ నడుస్తున్నది.

55 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని కాంగ్రెస్ ప్రచారం చేసుకుంటున్నది. వాస్తవానికి ఇది పచ్చిమోసం. కాంగ్రెస్ పార్టీ క్రెడిట్ చోర్‌కి కేరాఫ్ అడ్రస్‌గా మారిందని నిరుద్యోగులు ధ్వజమెత్తుతున్నారు. పక్కవాళ్ల క్రెడిట్ దొబ్బేయడంలో కాంగ్రెస్ నాయకులను మించినోళ్లు లేరని వాదిస్తున్నారు. నిజానికి గ్రూప్ 1, 2, 3 పోస్టుల భర్తీకి బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడే నోటిఫికేషన్లు ఇచ్చింది. మహిళా శిశు సంక్షేమశాఖ, పోలీస్, విద్యుత్తు సంస్థలు, గురుకులాల్లో ఉద్యోగాల భర్తీకి బీఆర్ఎస్ హా యాంలోనే నోటిఫికేషన్లు వెలువడ్డాయి. రకరకాల కారణాలతో వాటికి కాంగ్రెస్ పాలనలో కొన్ని నియామక ఉత్తర్వులు



ఇవ్వగా, మరికొ న్ని పరీక్షలు నిర్వహించారు. గ్రూప్-4 పోస్టులకు కూడా గత బీఆర్ఎస్ ప్రభుత్వమే నోటిఫికేషన్లు ఇచ్చి, పరీక్షలు నిర్వహించి భర్తీ చేయగా.. రేవంత్‌రెడ్డి వాటికి నియామక పత్రాలను అందించి తామే ఇచ్చినట్టు బిల్డప్ ఇచ్చారు. ఇంత కన్నా మోసం మరోటి ఉంటుందా? అని నిరుద్యోగ యువత ఉదహరణగా చూపుతున్నది. బీఆర్ఎస్ ఇచ్చిన ఉద్యోగాలను ఏమాత్రం జంకుగొంకు లేకుండా తమ ఖాతాలో వేసేసుకోవడంపై వారు ఆక్షేపిస్తున్నారు.

భగ్గుంటున్న నిరుద్యోగులు

ఉద్యోగాల భర్తీపై సర్కారు నిర్లక్ష్యంపై నిరుద్యోగులు భగ్గుమంటున్నారు. వయోపరిమితి మించిపోతుండటంతో చాలా మంది చివరి అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు. వారంతా పెద్ద సంఖ్యలోనే ఉండటం గమనార్హం. తమ బాధలు ప్రభుత్వానికి పట్టవా అంటూ వారు ఏకరువు పెడుతున్నారు. ప్రభుత్వం పట్టించుకోకుంటే ఉద్యమ బాట తప్పదని హెచ్చరిస్తున్నారు. దీంతో నిరుద్యోగ జేఏసీ నేతలు సరూర్‌నగర్ స్టేడియంలో భారీ బహిరంగసభకు సిద్ధమవుతున్నారు. ఈ నెల 24న నేతాజీ జయంతి సందర్భంగా రక్తదానం వంటి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు.

ఉత్తచేతులతో టీజీపీఎస్సీ..

ఇంతవరకు పోస్టుల భర్తీకి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వకపోవడంతో టీజీపీఎస్సీ ఉత్త చేతులతో నడుస్తున్నది. భర్తీ చేసే పోస్టులు తమ చేతిలో లేకపోవడంతో పాత నోటిఫికేషన్లను ఒక్కొక్కటిగా క్లియర్ చేస్తున్నది. మే తర్వాతే నోటిఫికేషన్లు జారీచేస్తామని టీజీపీఎస్సీ ఇటీవలే ప్రకటించింది. భర్తీచేసే ఉద్యోగాల వివరాలివ్వాలంటూ సర్కారుకు లేఖ రాస్తామని తెలిపింది. మే దాకా నోటిఫికేషన్లు రావన్నమాట. ఆ ఆరు నెలలు స్థానిక ఎన్నికల కోడ్ ఉండే అవకాశం ఉండటంతో ఉద్యోగ భర్తీపై ప్రభావం పడే అవకాశం ఉన్నది. దీంతో ఈ ఏడాది ఉద్యోగాల భర్తీ ఉండకపోవచ్చనే ఆందోళనలో నిరుద్యోగ యువకులు ఉన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడిస్తాం

మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అధికారాన్ని నిలబెట్టుకునేందుకు మరికొన్ని మోసాలకు తెరలేపుతున్నది. రెండు లక్షల ఉద్యోగాలు అబద్ధం. నెలకు నాలుగు వేల నిరుద్యోగ భృతి అబద్ధం. ఇది చాలదంటూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు గ్రూప్-1, గ్రూప్-2, ఎస్ఐ, కానిస్టేబుల్, డీఎస్సీ అంటూ మరోసారి మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నది. నిరుద్యోగుల సత్తాచూపుతాం. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి తీరుతామని జనార్దన్, నిరుద్యోగ జేఏసీ నేత అన్నారు.

# ప్రజాభవన్‌కు వస్తేనే ఇల్లు ఇస్తరా?

**-వారంలోనే 5,500 మందికిపైగా రాక**

**-దరఖాస్తుల్లో 87 శాతం ఇండ్ల కోసమే**

**-స్పష్టత ఇవ్వడంలో ప్రభుత్వం విఫలం**



**హైదరాబాద్, జనవరి 17 (నినాదం న్యూస్):** ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం వేలాది మంది ప్రజాభవన్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. మంగళ, శుక్రవారాల్లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి దరఖాస్తులు ఇస్తున్నారు. వారం రోజుల్లోనే ఏకంగా 5,562 దరఖాస్తులు వచ్చాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఓవైపు ప్రజాపాలన దరఖాస్తుల ఆధారంగా, క్షేత్రస్థాయిలో సర్వే చేసిన తర్వాతే ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రులు చెప్తున్నారు. ప్రజాభవన్‌కు వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖలకు పంపుతున్నామని అక్కడి అధికారులు ఆశ పెడుతున్నారు. ప్రజాభవన్‌లో దరఖాస్తు చేసిన ప్రతీఒక్కరి ఫోన్ నంబర్‌కు మెసేజ్ వస్తుండడంతో 'హైదరాబాద్‌కు వెళ్లి దరఖాస్తు చేస్తే ఇల్లు మంజూరవుతుందేమో?' అనే ఆలోచన జనంలో పెరిగిపోతున్నది. దీంతో వ్యయప్రయాసలకోర్చి ప్రజాభవన్ ముందు బారులు తీరుతున్నారు.

ఇంటి కోసం ఆశతో నిరుడు డిసెంబర్ వరకు ప్రజావాణికి సగటున 500 దరఖాస్తులు వచ్చేవి. నెల మొత్తంలో ఇండ్ల కోసం 300కు మించి దరఖాస్తులు రాలేదు. కానీ ప్రస్తుతం రోజుకు 3వేల మందికిపైగా తరలివస్తున్నారు. ఈ నెల 10న ప్రజావాణిలో 3,348 దరఖాస్తులు రాగా, ఇందులో 2,871, 86 శాతం మంది ఇందిరమ్మ ఇండ్ల కోసం చేసుకున్న దరఖాస్తులు ఉన్నాయి. శుక్రవారం ప్రజావాణిలోనూ 3,053 దరఖాస్తులు రాగా అందులో 2,691, అంటే 88శాతం దరఖాస్తులు ఇందిరమ్మ ఇండ్ల కోసం చేసినవేనని స్పష్టమవుతున్నది.

ప్రభుత్వం విఫలం

గతంలో ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా స్థలం ఉండి, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దరఖాస్తులపై అధికారులు క్షేత్రస్థాయి సర్వే చేస్తున్నారు. దరఖాస్తులను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని గమనించిన ప్రజలు ప్రజాభవన్‌కు పోటెత్తుతున్నారు. ఇందిరమ్మ కమిటీల్లో ప్రధానంగా కాంగ్రెస్ నేతలకే చోటు కల్పించడం, ఇంచార్జి మంత్రి చెప్పిన వారికే ఇండ్లు ఇవ్వాలన్న నిబంధనలు ఉండడంతో జనం ఆందోళన చెందుతున్నారు. గ్రామాల్లో దరఖాస్తు ఇస్తే ఇల్లు రాదేమోనని, ప్రజాభవన్‌కు వస్తేనే దరఖాస్తు పరిశీలిస్తారని భావిస్తున్నారు. దీంతో దూరప్రాంతాల నుంచి హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌కు వచ్చి అర్జీలు ఇస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలని 'ఊర్లో ఉంటే ఇల్లు మంజూరవుతుందా? లేదా ప్రజాభవన్‌లో దరఖాస్తు చేసినవారికి ఇల్లు మంజూరవుతుందా? అనే అంశంలో స్పష్టమైన ప్రకటన చేయాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

- అజాగ్రత్తగా వాహనం నడిపిన యువకుడిపై కేసు నమోదు
- త్రుటిలో తప్పిన పెను ప్రమాదం



**జమ్మికుంట, జనవరి 17 (నినాదం న్యూస్) :** రోడ్డుపై అజాగ్రత్తగా అధిక స్పీడుతో వాహనం నడిపి పలువురి ఢీకొట్టగా తీవ్ర గాయాలు అయిన ఘటన జమ్మికుంటలో చోటుచేసుకుంది. జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి తెలిపిన వివరాల ప్రకారం, వీణవంక రోడ్డులోని మురళీ థియేటర్ చౌరస్తా వద్ద జరిగిన ఈ ప్రమాదంలో ముక్కెర రాజ కొమురయ్య అనే వ్యక్తి తన షాపు నుండి కూరగాయలు కొనడానికి షాపు ముందు పార్కు చేసిన తన ద్విచక్ర వాహనాన్ని తీస్తుండగా అధిక స్పీడుతో ఒకే వాహనంపై ముగ్గురు వ్యక్తులు వస్తూ ఆయనను ఢీ కొట్టారు. దీనితో రాజా కొమురయ్య కు గాయాలయ్యాయి. అదే సమయంలో తన కుటుంబ సభ్యులతో కలిసి ఈదునూరి కుమారస్వామి అతని భార్య సుమలత అనే భార్యాభర్తలు వారి బండిపై వెళ్తుండగా అధిక స్పీడ్ తో ఉన్న యమహా బండి వారిని కూడా ఢీ కొట్టడంతో వారికి రక్తం వచ్చే విధంగా గాయాలు అయ్యాయని వెంటనే వారిని 108 ద్వారా జమ్మికుంట ప్రభుత్వ హాస్పటల్ కు తరలించి మెరుగైన వైద్యం కోసం పట్టణంలోని ప్రైవేటు హాస్పటల్ కు తరలించడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం యమహా వాహనంపై వచ్చిన వారి వివరాలు సేకరించ గా మండలంలోని కేశవపూర్ గ్రామానికి చెందిన మైస అభిషేక్ (19) అనే యువకుడు మరో ఇద్దరు వ్యక్తులతో కలిపి అధిక వేగంతో వాహనాన్ని నడిపి ఈ ప్రమాదానికి కారణమయ్యాడని అతనిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

# పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుండి అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేసేందుకు సిద్ధం చేసిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రతా కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం కాటారం మండలం కొత్తపల్లిలో జరుగుతున్న రైతు భరోసా, ఆహార భద్రతా కార్డుల విచారణ ప్రక్రియను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఎంపిక నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు పథకాల అమలుకు జిల్లాలో సర్వే ప్రక్రియ ముమ్మరంగా జరుగుతున్నట్లు తెలిపారు. ఈ సర్వేలో భాగంగా పర్యవేక్షణకు అన్ని మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించామని తెలిపారు. విచారణ టీంలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వ్యవసాయ యోగ్యమైన, వ్యవసాయానికి పనికి రాని భూముల వివరాల పక్కాగా నమోదులు సేకరిస్తున్నాయని ఆయన వివరించారు. సర్వే నిర్వహణ ద్వారా పథకాల అమలకు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వే నిర్వహణ వచ్చే టీంలకు ప్రజల సహకారం అందించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాల లబ్ది అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యంగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి గ్రామసభల్లో జాభితా ప్రదర్శన చేసి అర్హులను ఎంపిక చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. రైతు భరోసా,రేషన్ కార్డుల సర్వే తీరును పరిశీలించిన కలెక్టర్ సిబ్బందిని అభినందించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని జాబితాలో పేర్లు లేని కుటుంబాలు సర్వే అధికారి వద్ద తన పేర్లు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. రైతు భరోసాకు సాగులో ఉన్న భూముల వివరాలు నమోదుకు వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వేలో పాల్గొంటున్నారని తెలిపారు. వ్యవసాయానికి అనువుగా లేని భూములు అనగా నాలాలు, కన్వర్షన్ అయిన భూములు, రియల్ ఎస్టేట్ భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, ప్రభుత్వం ప్రాజెక్టులు కొరకు తీసుకున్న భూములు, రాళ్లు, రప్పలు తదితర వివరాలను ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పకడ్బందీగా నమోదులు చేస్తున్నట్లు తెలిపారు. 16 నుండి 20 వరకు సర్వే జరుగుతుందని, 21 నుండి 24 వరకు గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సర్వే, గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఎంపిడిఓ బాబు, ఎంపివో వీరస్వామి, నాయబ్ తహసీల్దార్ రామ్మోహన్, ఏఈఓ దివ్య జ్యోతి, కార్యదర్శి జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ కార్పొరేటర్



**ఖమ్మం,జనవరి 17(నినాదం న్యూస్ ):** ఖమ్మం నగర పరిధిలోని స్థానిక 46,48వ డివిజన్ల నివాసితులు గుంజ చిన్న వెంకన్న ( గాంధీ) మరియు ఎస్ కే నజీర్ మృతితో ఆ కుటుంబ సభ్యుల రోదనలు! డివిజన్ జిల్లా నాయకులు మాజీ కార్పొరేటర్ తోట రామారావు ఆ కుటుంబ సభ్యులను ఓదారుస్తూ అందరితో కలియుగ తిరుగుతూ మృతి చెందటం బాధాకరమని ఆ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కలిపిస్తూ మీ కష్టంలో ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటానని పార్థివ దేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ విషాదకర కార్యక్రమంలో గుంజా వెంకటేష్, గుంజ కోటయ్య లింగమ్మ, డివిజన్ బాధ్యులు కిషన్ నాయక్, మైనారిటీ నాయకులు బాబా ఎండి హైమద్, ఎస్ కే సాదిక్,%హీూ% ఖదీర్, ఎండి అన్వర్, ఎండి జాఫర్ నవీన్ గుత్తి తదితరులు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు సకాలంలో మందులును సరఫరా చేయాలి

**ఖమ్మం, జనవరి 17(నినాదం న్యూస్ ):** రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో మందులను సరఫరా చేయాలని ట్రైనీ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట అన్నారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం ఐ డి ఓ సి నందు ఫార్మాసిస్ట్ ల వర్క్ షాప్ జరిగింది. ఈ వర్క్ షాప్ నకు ముఖ్య అతిధిగా ట్రైని కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ హాజరై మాట్లాడుతూ మందుల నిలవలు, సరఫరాలు ఔషది పోర్టల్ లో అప్ డేట్ చేసి రోగులకు ఇబ్బంది కలుగకుండా చూడాలని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి కళావతి బాయి మాట్లాడుతూ ఫార్మాసిస్ట్ లు జిల్లా లో అన్ని ఆసుపత్రిలలో సరిపడా మందులను నిలువ ఉంచి రోగులకు సరిపడా మాత్రలను అందించి ఆరోగ్యాలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీ ఎచ్ ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్ డాక్టర్ సైదులు, డాక్టర్ చందునాయక్, డాక్టర్ వెంకట రమణ, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మానుకోట జైత్రయాత్రను జయప్రదం చేయండి

**- టీయూఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి చంటి భద్రయ్య**

**ములుగు ప్రతినిధి, (నినాదం):** ఈ నెల 19న మానుకోటలో జరుగు తెలంగాణ ఉద్యమకారుల జైత్రయాత్రను జయప్రదం చేయాలని టీయూఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి చంటి భద్రయ్య ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాలయాపన చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఏర్పడి యేడాది గడిచినా 250 గజాల ఇంటి స్థలం ఇవ్వడానికి మనసు రావడం లేదని అన్నారు. తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులు తిరిగి తమ హక్కుల కోసం మరో పోరాటం చేయాల్సి రావడం విచారకరమని అన్నారు. ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని కోరారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి వెంటనే ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులు అందరు తప్పనిసరిగా అధిక సంఖ్యలో హాజరై జైత్రయాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# హైదరాబాద్ వెళ్తూ అనంతలోకాలకు

**-రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి మరొకరి పరిస్థితి విషమం**



**కొడంగల్ నినాదం:** సంక్రాంతి సెలవులు ముగియడంతో చదువుకోడానికి హైదరాబాద్ వెళ్తున్న క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. బొంరాస్ పేట్ మండలం లోని మైసమ్మ గడ్డ తండాకు చెందిన వెంకటేష్(22),మరోయువకుడు సంతోష్(20)లు కలిసి వెంకటేష్ ను పరిగి లో దించేందుకు సంతోష్ బైక్ పై వెళ్తుండగా 163జాతీయ రహదారిపై ఎదురుగా వస్తున్న డిసిఎం వాహనం ఢీకొట్టడంతో వెంకటేష్ అక్కడికక్కడే మృతిచెందాడు. తీవ్రగాయాలపాలైన సంతోష్ ను పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.తన కొడుకు చావుకు కారణమైన డిసిఎం వాహన డ్రైవర్ పై కేసునమోదు చేయాలని మృతుడి తండ్రి దేగవత్ రాములు బొంరాస్ పేట్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై రవూఫ్ తెలిపారు.

# ప్రజా పాలన కొనసాగిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు**
**భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్**
**డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్**

**మహేశ్వరం, జనవరి 17 ( నినాదం న్యూస్) ::** అన్ని వర్గాల ప్రజలు కు లబ్ధి చేకూరే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన చేస్తున్నాడని భారత్ గోర్ బంజారా సేవా సమితి రాష్ట్ర చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజలకు అండగా నిలిచిన గొప్ప వ్యక్తి అని అన్నారు. రైతులకు రెండు లక్షల రూపాయల రుణ మాఫీ, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే సౌకర్యం కల్పించి పేద ప్రజల మన్ననలను పొందిన మొట్టమొదటి వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నియోజకవర్గ ప్రజలకు అండగా నిలిచి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి తెలంగాణ రాష్ట్రం ముఖ్య మంత్రి సీఎం రేవంత్ రెడ్డి తోనే అభివృద్ధి సాధ్యమని సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# పరిశ సీతారత్నం ట్రస్ట్ సేవలు అభినందనీయం

**ఖమ్మం, జనవరి 17(నినాదం న్యూస్ ):**
ఖమ్మం జిల్లాలోప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూతగా నిలుస్తున్న పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ కడారు విజయభాస్కరరెడ్డి అన్నారు. శుక్రవారం నాడు జిల్లా కలెక్టరేట్ కాంప్లెక్స్ లోని కార్మికశాఖ కార్యాలయంలో భీఫార్మసీ చదువుతున్న నిరుపేద విద్యార్థిని ఈడబోయిన ఇందు కు పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ చేయూతగా అందించిన ఇరవై వేల రూపాయల చెక్కు, జ్ఞాపిక ట్రస్ట్ ఫౌండర్ మరియు ఛైర్మన్ పరిశపుల్లయ్య తో కలసి కార్మిక శాఖ



డిప్యూటీ కమిషనర్ విజయభాస్కరరెడ్డి అందజేశారు. ఖమ్మం నగరం లోని పాండురంగాపురం ప్రాంతానికి చెందిన ఈడబోయిన వెంకన్న, అంజమ్మ రోజు కూలీతో జీవిస్తుండగా, చిన్న కుమార్తె అయిన ఇందు ఖమ్మం లోని ప్రైవేట్ కళాశాలలో భీఫార్మసీ చదివించటానికి ఆర్ధికంగా సతమతమౌతున్నారు. ఈ విషయాన్ని ప్రాంతానికి చెందిన పెన్షనర్ స్వర్గం పుల్లయ్య విద్యార్థిని ఇందు కు ఆర్ధిక చేయూత అందించమని చేసిన అభ్యర్ధన మేరకు చేయూత అందించినట్లు పరిశసీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ పరిశ పుల్లయ్య తెలిపారు. ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థులు తమ ఉన్నతవిద్యను మంచి లక్ష్యంతో, క్రమశిక్షణ తో పూర్తిచేసి కుటుంబానికి, సమాజానికి ఆదర్శంగా, చేయూతగా నిలవాలని విజయభాస్కరరెడ్డి కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మహంకాళి స్వరాజ్యలక్ష్మి, పరిశ లక్ష్మీరాజ్యం, బొగ్గారపుమధు, గొండేలమురళీకృష్ణ , పెన్షనర్లు పుల్లయ్య, రామకృష్ణారావు విద్యార్థిని తల్లి ఈడబోయిన అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గత పాలకుల నిర్లక్ష్యం వల్లే
# నా భూమి కబ్జాకు గురైంది

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 17 (నినాదం న్యూస్) :** భూకబ్జా దారుల నుండి తన భూమిని తనకు ఇప్పించి న్యాయం చేయాలనీ నిజామాబాద్ నగరవాసి అదే ప్రవీణ్ వేడుకొన్నారు. శుక్రవారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ.. తన భూమికి సంబందించిన అన్ని లింక్ డాక్యుమెంట్లు ఉన్నాయని, కొందరు నకిలీ పట్టాలు సృష్టించి, అట్రాసిటీ కేసులు పెడుతమంటూ భయబ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. రాజకీయంగా ఎదిగిన వ్యక్తులు ఏ పార్టీ అధికారంలో అంటే ఆ పార్టీ కి కొమ్ము కాస్తూ కబ్జాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఎం అర్ ఓ కార్యాలయంలో, మున్సిపల్ లో కొంత మంది అధికారులు అమ్ముడు పోవడం వల్లనే ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయన్నారు. కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు నకిలీ పట్టాలు  సృష్టించి ప్లాట్ కబ్జా చేశారని . అమర్ సింగ్ అనే వ్యక్తి వీర్ రాజ్ పేరిట నకిలీ పట్టా సృష్టించి 2018 లో కబ్జా చేశారని, ఇంజక్షన్ ఆర్డర్ రావడం వల్ల ఇన్ని రోజులు నేను బయట పెట్టలేక పోయాన న్నారు.. కొందరు కలసి మూటలుగా ఏర్పడి కబ్జా లు చేస్తున్నారని . బీసీ కమిషన్ వచ్చినపుడు వారికి బీసీ అట్రాసిటీ పెట్టాలని వినతి పత్రం సమర్పించామని అన్నారు. ఎం అర్ ఓ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం కింద అడిగితే పత్రాలు కాలిపోయినట్లు ఇస్తున్నారన్నారు.

# కన్నతల్లికి అన్నం పెట్టనోడు, పిన్న తల్లికి బంగారు గాజులు చేస్తాడా ?

**-హామీలతో తెలంగాణ ప్రజలకు మోసం**
**-ఒక్కఊర్లో నైనా రైతులకు రుణమాఫీ అయ్యిందంటే, రాజీనామా చేస్తా**
**-రైతుల కోసం రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేస్తాం**
**-చేవెళ్లలో ఉప ఎన్నిక ఖాయం**
**మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**





**చేవెళ్ల జవనరి 17(నినాదం న్యూస్):-** అమ్మకు అన్నం పెట్టనోడు చిన్నమమ్మకు బంగారు చేయిస్తాడా..? తెలంగాణలో ఉద్ధరించనోడు... ఢిల్లీలో ఉద్ధరిస్తడా...?" అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు డిసెంబర్ 3 తారీఖు కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, ఉరికిపోయి రుణం తెచ్చుకోవాలని చెప్పిన రేవంత్ రెడ్డి... ఏడాదైనా రుణమాఫీ చేయడం లేదని మండిపడ్డారు. చిత్తశుద్ధి ఉంటే సీఎం సొంతూరు కొండారెడ్డి పల్లెకు లేదా కొడంగల్కు పోదామన్నానని, ఒక్క ఊర్లనైనా రైతులు రుణమాఫీ పూర్తయ్యిందని చెబితే రాజీనామా కాదు రాజకీయ సన్యాసం తీసుకుంటానని అసెంబ్లీలో రేవంత్ రెడ్డి కి మొఖం మీదనే చెప్పానని గుర్తుచేశారు. రాష్ట్రంలో ఏ ఊరికైనా పోదామని ఒక్క ఊర్లనన్నా రుణమాఫీ 100 శాతం పూర్తియితే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అందరం రాజీనామా చేస్తామని సవాల్ చేశారు. శుక్రవారం చేవెళ్ల నియోజవర్గంలోని షాబాద్ మండల కేంద్రంలో షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి పోయి ఆరుగ్యారంటీలు, రుణమాఫీ అమలు చేశామని చెబుతున్నాడని ఇది ఈ ఏడాదిలోనే పెద్ద జోక్ అని విమర్శించారు. 25 శాతం రుణమాఫీ కూడా చేయకుండా ఢిల్లీకి పోయి మొత్తం రుణమాఫీ చేశా అని చెప్పేందుకు సిగ్గు, శరం ఉండాలని మండిపడ్డారు. కేసీఆర్ రైతులకు బిచ్చం ఏసినట్లు ఎకరాకు 10 వేలు ఇస్తున్నాడని, కాంగ్రెసు గెలిపిస్తే 15 వేలు ఇస్తామని చెప్పారని, ఒక్క రూపాయన్న ఇచ్చిండా... అని అడిగారు. ఎన్నికలకు ముందు కేస్ - రైతుబంధు కింద రూ.7,600 కోట్లు రైతు అకౌంట్లలో వేయబోతే... ఈసీకి లేఖ రాసి ఆపాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ డబ్బులనే పార్లమెంట్ ఎన్నికలకు ముందు రైతుల అకౌంట్లలో వేశారని, వానాకాలం రైతుబంధు మాత్రం ఎగ్గొట్టాడని ఆరోపించారు. కేసీఆర్ నాట్లేసేటప్పుడు డబ్బులిస్తే రేవంత్ ఓట్లప్పుడు మాత్రమే ఇస్తున్నాడని ఎద్దేవా చేశారు.

**రైతులను జైలుకు పంపిన సీఎం...**

కొడంగల్ నియోజకవర్గంలో మా భూమి మాకు కావాలని అడిగిన పాపానికి 40 మంది రైతులను జైల్లో పెట్టించారని, హీర్య నాయక్ అనే రైతుకు గుండె పోటు వస్తే బేడీలు వేసి ఆస్పత్రికి తీసుకెళ్లారని మండిపడ్డారు. రైతుల పక్షాన పోరాటం చేసినఎమ్మెల్యే నరేందర్ రెడ్డిని 37 రోజులు జైలుకు పంపించారని, రైతుల కోసం ఆయన మరో 40 రోజులైనా జైలుకు పోయేందుకు సిద్ధమని అంటుండన్నారు. ఆయనే కాదు తాను కూడా చెబుతున్నానని 37 రోజులే కాదు... 365 రోజులు జైల్లో పెట్టినా భయపడేది లేదని స్పష్టం చేశారు.

చేవెళ్లలో ఉప ఎన్నిక

చేవెళ్లలో ఉప ఎన్నిక రాబోతోందని కేటీఆర్ తెలిపారు. ఓట్లేసి గెలిపించిన ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి సంకలో చొచ్చిందని, ఎండా పోయివని అడిగితే అభివృద్ధి కోసం అంటున్నాడని మండిపడ్డారు. ఏడాది కాలంలో ఏం అభివృద్ధి చేశావో చెప్పాలని,రైతుబంధు ఇచ్చినవా.... ఆడబడ్డలకు నెలకు రూ.2500, తులం బంగారం ఇచ్చినవా.. అని ప్రశ్నించారు. చేవెళ్లతో సహా రాష్ట్రంలో పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేల స్థానంలో 2025లోనే ఉప ఎన్నిక వస్తుందని, కాంగ్రెస్కు బుద్ధి చెప్పేందుక సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. రైతులు, మహిళలకు బాకీ పడ్డ సీఎం డిసెంబర్ 3 తర్వాత ఎకరాకు 15 వేల రైతుబందు ఇస్తానని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి...వానాకాలం రైతుబంధు ఎకరాకు 7500 చొప్పున బాకీ ఉన్నాడన్నారు. మహిళలకు నెలకు రూ.2,500 చొప్పున ఏడాదికి 30 వేలు, పెళ్లిళ్లు అయిన 5 లక్ష మంది ఆడబిడ్డలకు తులం బంగారం బాకీ ఉన్నాడన్నారు. ముసలోళ్లను కూడా మోసం చేశాడని, ఇంట్లో ఒక్కొరికి కేసీఆర్ 2వేల ఫించన్ ఇస్తే ఇంట్లో ఇద్దరికి రూ.4 వేల చొప్పున ఇస్తామని చెప్పి మాట తప్పాడని మండిపడ్డారు. 100 రోజుల్లో అమలు చేస్తామన్న ఆరుగ్యారంటీలతో పాటు 420 హామీలు ఇచ్చి.. అమలు చేయకుండా మోసం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, వాళ్ల రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నేతలపై కేసులు పెట్టాలని సూచించారు. అయితే పోలీసోళ్లు దరఖాస్తు ఇచ్చినా తీసుకోరని, "అందుకే ఓట్లప్పుడ్డుతే సుర్కు పెట్టాలని పిలుపునిచ్చారు. సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలప్పుడు కాంగ్రెస్ నేతలు ఓట్ల కోసం వస్తే.. హామీలు ఏమైనయ్ బిడ్డా... అని నిలదీయాలని పిలుపునిచ్చారు. మందికి పుట్టిన బిడ్డలను మా పిల్లలని అంటున్నరు.కేసీఆర్ ఇచ్చిన 44 వేల ఉద్యోగాలను కూడా ఆయనే ఇచ్చానని ఢిల్లీలో చెప్పుకుంటున్నాడని. ప్రపంచంలో ఎవరన్నా మందికి పుట్టిన బిడ్డలను తమ బిడ్డలుగా చెప్పుకుంటారా.. అని నిలదీశారు. రైతుభరోసా కింద 15 వేలు ఇస్తామని చెప్పి.. జనవరి - నుంచి 12 వేలు ఇస్తామంటున్నారని. ఎన్నికల్లో చెప్పినట్లు 15 వేలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. వీటితో పాటు రాష్ట్రంలో ఉన్న 70 లక్షల మందికి 100 శాతం రుణమాఫీ, 22 లక్షల మంది కౌలు రైతులకు రూ.12 వేల చొప్పున, భూతి లేని రైతులకు కూలీలకు 12 వేల చొప్పున ఇవ్వాలని కోరారు. రైతుబంధు, రుణమాఫీ, రైతుబీమా హామీల అమలు కోస - రైతు ధర్నా చేపట్టామని, ఇది ఆరంభమేనని 21న నల్గొండలో తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా రైతు ధర్నాలు చేపడుతామని హెచ్చరించారు. మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూలి..
సీఎం ఢిల్లీలో కూర్చొని రుణమాఫీ చేశామని చెబుతున్నారని, ఇక్కడే కుమ్మరి గూడకు చెందిన చెన్నమ్మ 54 వేల రుణం అలా "ఉందని అంటున్నారని, ప్రతి ఊర్లో ఇదే పరిస్థితి ఉందన్నారు.

కేటీఆర్ ను  జైలుకు పంపేందుకు సీఎం కుట్ర: ఆర్ఎస్పీ

మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి కేటీఆర్ను జైలుకు పంపించాలని ప్రతిక్షణం కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. ప్రజలను మోసం చేసినోళ్లను, రైతుల భూములు గుంజుకుంటునోళ్లపై జైల్లో పెట్టాల్నా... ప్రపంచంలో ఏడు దేశాలకు మాత్రమే పరిమితమైన ఫార్ములా- ఈ ని మన దగ్గరికి తీసుకొచ్చి తెలంగాణను ప్రపంచ పటంలో ప్రత్యేకంగా నిలిపిన కేటీఆర్ను జైల్లో పెట్టాలన్నా అని ప్రశ్నించారు. 50 లక్షల నోట్ల కట్టలతో రెడ్ హ్యాండెడ్గా దొరికిన వ్యక్తి మనకు సీఎం కావడమి దురదృష్టమని, ఆదానీ దగ్గరి నుంచి 100 కోట్లు తీసుకొని 12 వేల కోట్ల తెలంగాణ ఆస్తిని ఆదానీకి కట్టబెట్టేందుకు ప్రయత్నించారని విమర్శించారు. దీనిపై పోరాటం చేస్తే ఏసీబీ, ఈడీ కేసులు పెట్టి జైలుకు పంపాలని చూస్తున్నరని మండిపడ్డారు. కాంగ్రెస్ వచ్చాక గురుకులాల్లో 54 మంది పిల్లలు విషఆహారం తిని చనిపోయారని, మా పిల్లలన చంపే హక్కు ఎక్కడిదని నిలదీశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, మహమూద్ అలీ, ఎమ్మెల్యేలు ముఠాగోపాల్, పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పట్నం నరేందర్ రెడ్డి, మెతుకు ఆనంద్, అంజయ్య యాదవ్, మహేశ్వర్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, సీనియర్ నేతలు క్యామా మల్లేశ్, నాగేందర్ గౌడ్, పట్లోళ్ల కార్తిక్ రెడ్డి, శుభప్రద్ పాటిల్, పార్టీ నియోజకవర్గ మాజీ ఇన్చార్జి దేశమోళ్ల ఆంజనేయులు, మండల అధ్యక్షుడు గూడూరు నర్సింగ్ రావు,పెద్దోళ్ల  ప్రభాకర్ ,బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కోనపురం శశిపాల్, దిలీప్ రెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు శివకుమార్, నేతలు రామ్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, వెంకట్ యాదవ్, కేతన రమేశ్, కుమ్మరి దర్శన్, జడల రాజేందర్ గౌడ్, చొక్కంపేట రామ్ చందర్, నవీన్, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా
## జిల్లా సహాయ కార్యదర్శిగా రామ్ కుమార్



పెద్దపల్లి, జనవరి17(నినాదం) : హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా జిల్లా సహాయ కార్యదర్శిగా మన్నె రామ్ కుమార్ నియమితు లయ్యారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కొండల రాజేందర్ కుమార్ శుక్రవారం నియామక ఉత్తర్వులు అందించారు. ఈ సంద ర్భంగా రామ్ కుమార్ మాట్లాడుతూ, పేద, బలహీన, అగ్రవర్ణ కుల పేదలకు నిస్వార్థ సేవలందిస్తానన్నారు.మానవహక్కుల ఉల్లంఘణ లేని సమాజం కోసం కృషి చేస్తానని ప్రకటించారు. అన్యాయం చేసేవారె వరైనా సరే వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పట్ల బాధ్యతతో పనిచేస్తానని పేర్కొన్నారు. కాగా, తన నియామకానికి సహకరించిన నేషనల్ చైర్మన్ చెన్నుపాటి శ్రీకాంత్, జనరల్ సెక్రటరీ నందం నర్సింహులు, అడిషనల్ జనరల్ సెక్రటరీ మాదాసు చారేంద్ర, జిల్లా అధ్యక్షులు కొండల రాజేందర్ కుమార్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గురుకులలో మిగిలిన ఖాళీల ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం...

### గురుకుల ప్రిన్సిపాల్ గిరిజ..



సుల్తానాబాద్, జనవరి 17 (నినాదం న్యూస్): తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ ,ఎస్టీ, బీసీ జనరల్ గు రుకులాలలో ఐదవ తరగతి ప్రవేశాలకు, సి ఓ ఈ అలుగునూర్ గౌలిదొడ్డి హైదరాబాద్ లో 9వ తరగ తి లో, 6 వ తరగతి కి సైనిక్ స్కూల్ (బాలుర)రు క్మాపూర్ లో 6 తరగతి నుండి 9వతరగతి వరకు బ్యాక్లాగ్ మిగిలిన ఖాళీల కోసము కూడ దరఖా స్తు చేయడానికి చివరి తేదీ ఫిబ్రవరి 1,2025 పరీక్ష తేదీ ఫిబ్రవరి 23 ,2025 గాను కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నోటిఫికే షన్ విడుదల అయిన సందర్భము లో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు చే కామన్ ఎంట్రన్స్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గర్రెపల్లి బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ గిరిజ, వైస్ ప్రిన్సిపాల్ మంజుల, జూనియర్ లెక్చరర్ గద్దం అ శోక్ రెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

### పాత్రికేయుని కుటుంబాన్ని పరామర్శించిన కోరుకంటి..!!

### రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని జనవరి 17 (నినాదం న్యూస్): ఇటీవల గుండెపోటు మృతి చెందిన పాత్రికేయుడు చిరంజీవి కుటుంబాన్ని శుక్రవారం రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ పరామర్శించారు. కుటుంబసభ్యులను ఓదార్చారు. వీరి వెంట బి.ఆర్.ఎస్ నాయకులు గంధం నందు తదితరులున్నారు.

# పేద ప్రజలను ఆదుకునేది కాంగ్రెస్ ప్రభుత్వమే

### ప్రజలకు అన్ని విధాల ఆదుకుంటూ అందరికీ అందుబాటులో ఉంటాం : పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు





పెద్దపల్లి రూరల్ జనవరి 17 నినాదం: ఎలిగేడు మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో శు క్రవారం రోజున ఎలిగేడు మండలంలోని పలు గ్రామాలకు సంబంధించిన 30 మంది కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.30,03,480 ల విలువ గల చెక్కులను పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, ఇందిరమ్మ పాలనలోనే ప్రజలందరూ సుభిక్షంగా ఉంటారని, నియోజకవర్గంలోని ప్రజలకు ఎల్లవే ళలా అందుబాటులో ఉంటానని ప్రజలకు ఏ అవసరం వచ్చిన తనను నేరుగా సంప్రదించవచ్చునని అన్నారు.అనంతరం ఎలిగేడు మండలం, లాలపల్లి గ్రామంలో శ్రీ.మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నిర్వహించుకున్నారు. మండల ప్రజలు ఎమ్మెల్యేను ఘనంగా సత్కారించిన ఆలయ కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామా రాజేశ్వర్ రెడ్డి,సంతోష్ రావు తసిల్దార్ బషీరుద్దీన్, ఎంపీడీవో భాస్కర్ రావు ,హర్షణపెల్లి వెంకటేశ్వర్ రావు,బుర్ర సత్యనా రాయణ,నరహరి సుధాకర్ రెడ్డి,అమ్ముల రమేష్, పర్శరాములు, కుమార్, సత్యనారాయణ, వెంకటేష్ , తిరుపతి, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మాతా శిశు ఆస్పత్రిపై నిర్లక్ష్యం

- రెండు నెలలుగా డాక్టర్‌ను నియమించలేని దుస్థితి
- మెరుగైన వైద్యసేవలందించిన చరిత్ర బీఆర్ఎస్‌దే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని జనవరి 17 (నినాదం న్యూస్): బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాతా శిశు ఆస్పత్రి నిర్మాణం చేసి మెరుగైన సేవలు అందిస్తే ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆ ఆస్పత్రిపై మంత్రి నిర్లక్ష్యం చేస్తున్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. శుక్రవారం మంథని పట్టణంలోని మాతా శిశు ఆస్పత్రిని ఆయన సందర్శించి ఆయా వార్డులను పరిశీలించారు. ఆస్పత్రిలో ఎంత మంది డాక్టర్లు ఉన్నారని, సిబ్బంది ఎంతమంది అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రెండు మాసాలుగా గైనకాలజిస్ట్ వైద్యుల నియామకం జరుగలేదని సిబ్బంది ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నిత్యం ముఖ్యమంత్రితో కలిసి తిరుగుతున్న మంథని ఎమ్మెల్యే తన సొంత నియోజకవర్గంలోని మాతా శిశు ఆస్పత్రిలో ఒక వైద్యుడిని నియమించకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన నాయకుడికి ఒక పెద్ద పదవి వస్తే ప్రజలు ఎంతో ఆనందిస్తారని, తమకు ఎంతోమేలు జరుగుతుందని ఆశిస్తారని, కానీ ఇక్కడ మాత్రం అందుకు భిన్నంగా జరుగుతోందన్నారు. మంథని ప్రజల ఓట్లతో గెలిచి మంత్రిగా అయిన మంథని ఎమ్మెల్యే మంథని ప్రజల కష్టాలను పట్టించుకోవడం లేదని, రెండు నెలలుగా మాతా శిశు ఆస్పత్రిలో ఒక గైనకాలజిస్ట్ డాక్టర్‌ను నియమించడంలో విఫలం అయ్యారని ఆయన ఎద్దేవా చేశారు. రెండు నెలలుగా వైద్యుడిని నియమించకపోవడం ఎవరి తప్పో ఆలోచన చేయాలన్నారు. తాము ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తే వాటికి సరైన సమాధానం చెప్పకుండా కింది స్థాయి నాయకులతో తనను దూషించిపిస్తున్నారని, మాతా శిశు ఆస్పత్రి విషయంలో ఒక స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సామాజిక వైద్యశాలలో ఆడబిడ్డలు కాన్పులై వేసవికాలంలో ఉక్కపోతతో ఇబ్బందులు పడుతుంటూ తన ఆడబిడ్డల్లా బావించి ఏసీలు పెట్టించామని, అలాగే మాతా శిశు ఆస్పత్రిలో కూలర్లు అందించామని ఆయన గుర్తు చేశారు. ఈనాడు మంథని ఎమ్మెల్యే మంత్రిఅయ్యారని ఆస్పత్రికి మంచి రోజులు వచ్చాయని, మరిన్నిసౌకర్యాలు మెరుగుపడుతాయని భావిస్తే అందుకు భిన్నంగా ఆస్పత్రిని నిర్లక్ష్యంగా వదిలేశారని ఆయన వాపోయారు. ఒక వైద్యురాలు లేకపోవడంతో ఆస్పత్రిలో సుమారు 20మంది సిబ్బంది ఖాళీగా ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని, ఎంతో మంది ఆస్పత్రికి వైద్యంకోసం వచ్చి డాక్టర్ లేక గోదావరిఖని, కరీంనగర్ లాంటి పట్టణాలకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంథనికి 30కిలో మీటర్ల దూరంలోనే కలెక్టర్ కార్యాలయం ఉందని, అయినా కలెక్టర్ ఈ విషయంపై దృష్టి పెట్టకపోవడం బాధాకరమన్నారు. తరచూ ఈ ప్రాంతంలో పర్యటించే కలెక్టర్ మాతాశిశు ఆస్పత్రిలో వైద్యుల నియామకం ఎందుకు చేయడం లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా మంథని ఎమ్మెల్యే స్పందించి మాతా శిశు ఆస్పత్రిలో వెంటనే వైద్యురాలును నియమించి మెరుగైన సేవలుఅందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## కర్ణాటకలో మరో దోపిడీ ఘటన

### బ్యాంకులో తుపాకులతో బెదిరించి నగదు దోపిడీ

మంగళూరు : కర్ణాటకలోని బీదర్‌లో దోపిడీకి పాల్పడి అక్కడ ఇద్దరిపై కాల్పులు జరిపిన ఘటన మరువకముందే కర్ణాటకలో శుక్రవారం మధ్యాహ్నం మరో దోపిడీ జరిగింది. దక్షిణ కన్నడ జిల్లాలోని ఉల్లాల్ కేసీ రోడ్డులో ఉన్న ఓ బ్యాంకులోకి పట్టపగలే దోపిడీ ముఠా ప్రవేశించింది. బ్యాంకు ఉద్యోగులు, ఖాతాదారులను తుపాకులతో బెదిరించిన ముఠా సభ్యులు.. భారీ మొత్తంలో నగదు, బంగారం దోచుకొని పరారయ్యారు. ఫియట్ కారులో వచ్చిన ఐదుగురు దుండగులు ఈ దోపిడీకి పాల్పడినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. దోపిడీ తర్వాత దుండగులు మంగళూరు వైపు పరారైనట్లు తెలుస్తోంది.

## ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి..

- తబిత సంరక్షణ కేంద్రం పిల్లలతో భేటీ..
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష...



**పెద్దపల్లి,జనవరి17(నినాదం):** జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రామగుండంలోని తబిత సంరక్షణ కేంద్రం పిల్లలు వచ్చి కలిసారు.తబిత ఆశ్రమంలో చదువుతున్న 10 మంది విద్యార్థులను గుర్తించిన జిల్లా కలెక్టర్ వారికి భూపాల్ పల్లి జిల్లా కాటారం ప్రభుత్వ గురుకుల పాఠశాలలో ప్రవేశం కల్పించారు. ఇటీవల సంక్రాంతి సెలవులకు ఆశ్రమానికి వచ్చిన పిల్లలు జిల్లా కలెక్టర్ ను కలిసి తమ బాగా చదువు కుంటున్నామని, జీవితంలో ఉన్నత స్థాయిలో ఉంటామని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మనకు జీవితంలో అనేక కష్టాలు, బాధలు వస్తాయని, వాటిని అధిగమించి ధైర్యంగా నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన కోసం కృషి చేయాలని కలెక్టర్ పిల్లలకు సూచించారు. ప్రతిరోజు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, వ్యాయామం చేయాలని, కొంత సమయం క్రీడలకు కేటాయించాలని, ఉల్లాస వాతావరణంలో చదువుకోవాలని, చదువుపై శ్రద్ధ వహించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.గురుకులాల్లో సీట్ ఇప్పించిన జిల్లా కలెక్టర్, జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ కు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి కమలాకర్ కు పిల్లలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి కమలాకర్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం, ఇతర సమస్యలను పరిశీలించిన అదనపు కలెక్టర్

### పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు). రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఎసి) జె. అరుణ శ్రీ





**గోదావరిఖని జనవరి 17 (నినాదం న్యూస్):** శుక్రవారం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ, ఇతర సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. విట్టల్ నగర్‌లో ప్రమాదకరంగా పగుళ్లు చూపిన వంతెన పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. గౌతమి నగర్ లోని కంపోస్ట్ యార్డ్ , డ్రై రీసోర్స్ సెంటర్ పరిశీలించారు. తడి చెత్త తో కంపోస్ట్ తయారీ పటిష్టంగా జరిగేలా చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం నగర పాలక సంస్థ పారిశుద్ధ్య వాహన చోదకులతో సమావేశం నిర్వహించారు. ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు క్షేత్ర స్థాయిలో ఉండి విధులు నిర్వహించాలని ఆదేశించారు . సేకరించిన చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడ వేయకుండా డంపింగ్ యార్డ్ కు రవాణా చేయాలని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పారిశుద్ధ్య కార్మికు లకు ఇవ్వవలసిన ఉపక రణాలు , దుస్తులు వగైరా వెంటనే అందజే యాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాయలింగు , ఇఇ రామన్, సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం, సునీల్ రాథోడ్, ఎన్వి రాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ తదితరులు ఉన్నారు.



# బ్యాంకులు, ఎటిఎంల వద్ద భద్రతా ప్రమాణాలు పాటించాలి

### పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్ - ప్రతి బ్యాంక్ ఏటీఎం వద్ద తప్పనిసరిగా సెక్యూరిటీ గార్డు, సిసి కెమెరాలు, అలారం సిస్టం ఏర్పాటు చేయాలి

**గోదావరిఖని జనవరి 17 (నినాదం న్యూస్):** బ్యాంకు అధికారులు సిబ్బంది, పోలీస్ అధికారులతో సమన్వయంతో పనిచేస్తే నేరాలను నియంత్రించవచ్చని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి పేర్కొన్నారు. సిపి పోలీసు కార్యాలయంలో కమీషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జోన్ వ్యాప్తంగా ఉన్న ఎసిపి లు వివిధ బ్యాంకుల్లో పని చేస్తున్న బ్యాంకు అధికారులతో బ్యాంకుల, ఏటీఎంల వద్ద భద్రతా ప్రమాణాలు, సిసి కెమెరాల ఏర్పాటు, ఆర్థిక నేరాలు, గతంలో రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిధి లో జరిగిన బ్యాంకు మరియు ఏటీఎం సంబందించిన నేరాల గురించి, భవిష్యత్తు లో తీసుకోవలసిన భద్రత ఏర్పాట్లు, తీసుకోవలసిన జాగ్రత్తలపై, తదితర అంశాలపై సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ...రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ లో 109 బ్యాంకు లు, 79 ఏటీఎం సెంటర్స్ ,మంచిర్యాల జోన్ పరిధిలో 109 బ్యాంకు లు, 89 ఏటీఎం సెంటర్స్ లను గుర్తించడం జరిందని అన్నారు. బ్యాంకులు, ఎటిఎంల వద్ద పాటించాల్సిన భద్రతా ప్రమాణాలు బ్యాంకుల వద్ద భద్రతా ప్రమాణాలు తూచ తప్పకుండా పాటించాలని, ఎటిఎం కేంద్రాల వద్ద కచ్చితంగా గార్డును నియమించాలని సిపి ఆదేశించారు.నిరంతరం సెక్యూరిటీ గార్డు, సిసి కెమెరాలు, అలారం సిస్టం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రామగుండము కమీషనరేట్ పోలీసులు నిర్వహించిన ఆడిట్‌లో దాదాపు బ్యాంకులు, ఏటీఎంలలో అధిక నాణ్యత లేని సీసీ కెమెరాలు ఉన్నాయని, చాలా బ్యాంకుల వద్ద సెక్యూరిటీ గార్డులు లేరని ఈ సమావేశం అనంతరం అన్ని ఎటిఎంలలో, బ్యాంకులలో అలారం సిస్టమ్‌లతో పాటు సిసిటివి కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు.సెక్యూరిటీని నియమించాలని, దోపిడీ సమయంలో సిబ్బంది ఎలా ప్రతిస్పందించాలో దానిపై ఉద్యోగులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. లోపలికి వచ్చే వ్యక్తులను తనిఖీ చేయడానికి డ్యూటీలో ఉన్న గార్డుకు బ్యాంకు ప్రవేశ ద్వారం వద్ద ఒక (డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్)ను ఏర్పాటు (హ్యాండ్ హెల్డ్ మెటల్ డిటెక్టర్) అందించాలి. సెక్యూరిటీ గార్డును బ్యాంక్ లేదా సెక్యూరిటీ ఏజెన్సీ నియమించినప్పటికీ, అతని వ్యక్తిగత సమాచారం యొక్క పూర్తి రికార్డు, అతని ఫోటోతో పాటు, బ్యాంక్ వద్ద ఉంచాలి. కొత్తగా నియమితులైన వారు లేదా తాత్కాలిక ప్రాతిపదికన నియమించబడిన వారి పట్ల మరింత జాగ్రత్తగా ఉండండి. చాలా నేరాలలో నిందితులు సీసీటీవీ లపై స్ప్రే చేసి సిసిటివిలు పని చేకుండా చేసి దొంగాతలకు పాల్పడుతారు. బ్యాంక్ అధికారులను కూడా ఆదేశించారు. ఏదైనా ప్రమాదకరమైన సంఘటన జరిగినప్పుడు డయల్ 100 కు ,స్థానిక పోలీస్ కి సమాచారం ఉంచాలి.పని వేళల్లో మరియు తర్వాత బ్యాంకు ఆవరణలో కూర్చోవడానికి బదులు, బయట ప్రధాన ద్వారం వద్ద ఉండి అప్రమత్తంగా విదులు నిర్వహించాలి బ్యాంకు సమయం తరువాత బ్యాంకు ను పూర్తిగా డోర్స్ క్లోజ్ చేసి పని చేసుకోవాలి. బ్యాంకుల నుండి బంగారం ,డబ్బులు డ్రా చేసుకొని వెళ్ళే వాళ్ళను లక్ష్యంగా చేసుకుని, వారిని అనుసరించి వారిని దోచుకుంటారు. బ్యాంకు బయట వాహనాలు నిలిపే ప్రాంతాలలో కూడా సిసి కెమరాలు ఏర్పాటు చేసుకోవాలి. రాత్రి సమయం లో కూడా సెక్యూరిటీ గార్డ్స్ లను ఆకస్మికంగా వారి పనితీరు ను తనిఖీ చేయాలని సూచించారు.ఈ సమావేశం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, కమిషనరేట్ పరిధిలోని ఏసీపీలు, ఎ ఆర్ ఏసీపీ లు ప్రతాప్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ సతీష్, ఐటీ అండ్ కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ రాంప్రసాద్, ఆర్ఐ దామోదర్, బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# వీరభద్ర స్వామి ఆలయంలో త్రిశూలస్నానం

## నేడే అగ్నిగుండాలు.. కొనసాగుతున్న భక్తుల రద్దీ







**భీమదేవరపల్లి జనవరి 17 (నినాదం న్యూస్):** ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం స్వామివారికి విశేషంగా అష్టభైరవార్చన, నిత్యోపాసన, రుద్ర హోమం, శక్తి హోమం, మహా పూర్ణాహుతి నిర్వహించారు. కుంభ ఉద్వాసన స్వామివారికి మహా కుంభాభిషేకం, వీరభద్ర స్వామి పల్లెరం నిర్వహించి మేళ తాళాల నడుమ భక్తుల కోలాహటాల మధ్య పవిత్ర పుష్కరిణి చేరుకున్నారు. అర్చన, నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు. త్రిశూలేశ్వరుని సహితంగా పవిత్ర స్నానాలు ఆచరించి, స్వామివారి దివ్య మంగళ ఆశీస్సులు పొందారు.

ఉత్సవంలో భాగంగా ఉత్సవ అనంతరం శాంతి మంత్రపూర్వకంగా నిర్వహించే స్నానము త్రిశూల స్నానం అంటారు ఈ త్రిశూల స్నానంలో పాల్గొంచుకోవడం వల్ల శరీరగ్మతలు, శత్రు, రోగ,రుణ బాధలు దరి చేరవు త్రిశూల స్నానం ఆరోగ్యదాయకం అని అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ గుప్తా, ఆలయ కార్యనిర్వహణ అధికారి కిషన్ రావు, ఆలయ అర్చకులు కాంచనపల్లి రాజయ్య, మొగిలిపాలెం రాంబాబు, తాటికొండ వినయ్ శర్మ ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ముల్కనూర్ ఎస్సై ఎన్ సాయిబాబు ఆలయ సిబ్బంది భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొలుగూరి రాజుకును పరామర్శించిన మంత్రి పొన్నం



**భీమదేవరపల్లి జనవరి 17 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలుగూరి రాజు కాలు నొప్పితో బాధపడుతుండగా రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ శుక్రవారం రాత్రి మండలంలోని ములుకనూర్ లోని రాజు ఇంటికి చేరుకొని ఆయన ని పరామర్శించారు. మంత్రి వెంట కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య, మాజీ ఎంపీపీ బొజ్జపురి అశోక్ ముఖర్జీ, ఆదర్ రవి, మహిళా కాంగ్రెస్ నాయకురాలుచీదురుల స్వరూప, యూత్ కాంగ్రెస్ నాయకులు,నరేందర్,రాజు.వరుణ్ శ్రీకాంత్ కిషోర్, శ్రావణ్ తదితరులున్నారు.

## కొత్తకొండ వీరన్న ను దర్శించుకున్న

# ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**భీమదేవరపల్లి జనవరి 17 (నినాదం న్యూస్):** ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన భీమదేవరపల్లి మండలంలోని సుప్రసిద్ధ కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు మకర సంక్రాంతిని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణ కుంభం, గుమ్మడి కాయతో ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే పల్లా వేద ఆశీర్వచనం స్వీకరించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. అనంతరం కోరిన వరాలు ఇచ్చే కొంగు బంగారం కొత్తకొండ విరభద్ర స్వామి ప్రజలందరిని చల్లగా చూడాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే



పల్లా కోరుకున్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చాడ సరిత మండల పార్టీ ఇంచార్జ్ భూపతి రాజుమాజీ వైస్ ఎంపీపీ సంపత్ మాజీ మండల ఆప్షన్ నంబర్ మహమ్మద్ జానీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు దేవేందర్ టిఆర్ఎస్ కార్యకర్తలు యూత్ సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఐగా పదోన్నతి పొందిన కడ్తాల్ ఏఎస్ఐ

# నిరంజన్ ను సన్మానించిన దశరథ్ నాయక్



మహేశ్వరం, జనవరి 17 (నినాదం న్యూస్): కడ్తాల్ పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న నిరంజన్ కు ఎస్సై గా ప్రమోషన్ రావడం చాలా సంతోషకరంగా ఉందని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయనను స్థానిక నాయకులతో కలిసి నిరంజన్ కు శాలవగప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ సర్పంచ్ తులసి రా నాయక్ మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ శారద పాండు మాజీ డైరెక్టర్ లాయక్ ఆలీ నాయకులు మంగళపల్లి నరసింహ శ్రీను లక్ష్మణ్ రమేష్ సుదర్శన్ చిన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టు పరిశ్రమల సహాయాధికారిగా రషీద్



**భీమదేవరపల్లి జనవరి 17 (నినాదం న్యూస్):** కరీంనగర్ జిల్లా పట్టు పరిశ్రమల సహాయ అధికారిగా మహమ్మద్ రషీద్ పదోన్నతి పొందారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రషీద్ హుజురాబాద్ డివిజన్ సెరికల్చర్ అధికారిగా విధులు నిర్వహిస్తున్నాడు. జూలై 2024 నుండి జిల్లాలో ఒకే ఒక అధికారిగా పట్టు సాగు చేస్తున్న రైతులకు సలహాలు సూచనలు అందిస్తూ పట్టు పరిశ్రమ అభివృద్ధికి కృషి చేశాడు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు హుజురాబాద్ మండలం చిన్నపాపయ్యపల్లి, రంగాపూర్, గ్రామాలకు ప్రత్యేక అధికారిగా పనిచేశారు. శాఖా పరమైన అర్హతలు ఉన్నందున రషీద్ సహాయపట్టు పరిశ్రమ అధికారిగా పదోన్నతి కల్పిస్తూ డైరెక్టర్ ఆఫ్ సెరికల్చర్ యాస్మిన్ భాష ఉత్తర్వులు జారీ చేశారు.

## చెప్యాల ప్రభాకర్ మరణం బహుజన ఉద్యమానికి తీరని లోటు

### జనగామ నర్సింగ్.బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు



**భీమదేవరపల్లి జనవరి 17 (నినాదం న్యూస్):** హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం ధర్మారం గ్రామానికి చెందిన బహుజన్ సమాజ్ పార్టీ కరీంనగర్ మాజీ జిల్లా అధ్యక్షులు,తెలంగాణ ఉద్యమ కారుడు చెప్యాల ప్రభాకర్ ఇటీవల అకాల మరణం చెందారు. శుక్రవారం రోజు బి ఎస్ ఎస్, భోజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జనగామ నర్సింగ్ , చెప్యాల ప్రభాకర్ స్వగృహంలో ఆయన చిత్ర పాఠానికి పూలు వేసి నివాళులు అర్పించడం జరిగినది.తను బహుజన ఉద్యమములో, తెలంగాణ ఉద్యమములో చురుకైన పాత్ర పోషించారు, వారు లేని లోటు చాలా బాధకారం అన్నారు. ఈ కార్యక్రములో న్యాయవాదులు జేరిపోతుల కిరణ్, ఏసుదాసు, పొన్నాల వినోద్ కుమార్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## లక్ష డప్పులు,వేయి గొంతుల

# సభను విజయవంతం చేద్దాం

### హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి



**భీమదేవరపల్లి జనవరి 17 (నినాదం న్యూస్):** ఫిబ్రవరి 7 హైదరాబాదులో జరుగువేల గొంతులు లక్షల డప్పుల మహా ప్రదర్శనను ,ఈనెల 20న సన్నాహక ప్రదర్శనకు హనుమకొండ జిల్లాకు విచ్చేస్తున్న మందకృష్ణ మాదిగ రాకను విజయవంతం చేయడం కోసం శుక్రవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారం లో డప్పుల ప్రదర్శన ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగిల్ల చందర్ మాదిగ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగాఎమ్మార్పీఎస్, ఎంఎస్పి,హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి మాదిగమాట్లాడడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మల్లారం గ్రామ శాఖ నూతన కమిటీని వేయడం జరిగింది.అధ్యక్షునిగా నాగిల్ల తిరుపతి ఉపాధ్యక్షుడిగా నాగిల్ల శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శిగా ప్రశాంత్ నాగిల్ల కార్యవర్గ సభ్యులు సంపత్ గంగారం మహే బాబు సదానందం ప్రశాంత్ రాకేష్ శ్రీనివాస్ రాజు వెంకటయ్య యాదగిరి లను ఎన్నుకున్నారు.డప్పుల కళాకారుల మల్లారం గ్రామ అధ్యక్షుడుగా నాగిల్ల పరమేష్ నాగిల్ల లింగస్వామి ఉపాధ్యక్షులు యాదగిరి ప్రధాన కార్యదర్శిగా,కార్యవర్గ సభ్యులు బాబు శ్రీనివాస్ సంపత్ తరుణ్ వెంకటస్వామి రాజు సాంబరాజు సారయ్య రాజయ్య లను ఎన్నుకున్నారు.

## శబరికి బయలుదేరిన

# అయ్యప్ప స్వాములు



**అల్వాల్, జనవరి 17 (నినాదం న్యూస్):** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి నగేష్ కురుమ అయ్యప్ప స్వామి మాల విరమణ సందర్భంగా మెట్టుగూడలోని అయ్యప్ప స్వామి సన్నిధిలో ఇరుముడి కట్టుకొని శబరి బయలుదేరారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శబరి లోని స్వామివారి సన్నిధిలో మాల విరమణ చేస్తున్నానని అన్నారు.